# పంపు కింద నీటి చుక్క

– 'నిశాపతి'

గూబసి కుళాయి త్రిప్పెను. నీరము రాలేదు. కుళాయి త్రిప్పిన నీరము వచ్చును. అది సహజ ధర్మము. ధర్మమనగా నా ధర్మము నీరముదా? కుళాయిదా? నీరముదైనచో కుళాయి త్రిప్పకున్నను నీరు రావలెను. వచ్చుట లేదు. కుళాయిదైనచో త్రిప్పిన వెంటనే నీరము రావలెను. అట్లునూ వచ్చుట లేదు. పోనీ, త్రిప్పెడి చేతియందున్న దండమా అదియును పొసగదు. ఏలన అది పురపాలక సంఘము వారి కుళాయి. ఎవరైనను దానిని త్రిప్పవచ్చును.

నీరము రోజు విడచి రోజు మాత్రమే వచ్చును.

అనగా నీరము పట్ల చేతికన్ననూ, కుళాయి కన్ననూ అతీతమగు మహాసత్త్వమేదో యగోచరమైయున్నది. లోకమున జనులిట్లే తమ కర్తృత్వము లేని విషయములయందు సైతము కర్తృత్వమాపాదించుకొని, తమయంతవారు లేరనుకొనుచుందురు.

గూబసి మొగమున బొడమిన విసువును జూచి కొంకిరవ్వ నవ్వెను. అతడికి గూబసి యంతరంగమున జెలరేగెడి జిజ్ఞాసల బోలు తత్వముల యందంతటి అభినివేశము లేదు.

అతడు కన్నార్పకుండ గూబసినే చూచుచుండెను. ఆమె తన జడ ముందునకు వైచుకొనియుండెను. అది వక్షద్వయము నడుమగా నాని వల్మీక శృంగముల నడుమ నున్న దంద శూకము వలె నుండెను. ఆతడా సౌందర్యము నానందించుచుండెను. ఆస్వాదించుచుండెను. గూబసి మాటల నా చెవిని విని ఈ చెవిని వదలుచుండెను.

గూబసి పురావస్తు శాఖాధ్యక్షుని తనయ. కొంకిరవ్వ యతని మేనల్లుడు. ఆతడే పెంచి పెద్దజేసెను. శాతవాహన రాజుల నాతడు విశేషముగా అభిమానించును. 'వారు ఆంధ్రులు కారు,మహారాష్ట్రులు' అనువారిపై పూనకము వచ్చినట్లు విరుచుకుపడును. తన యభిమానమునకు నిదర్శనముగా కొమరితకును, మేనయల్లునకును వాటి పేర్లే పెట్టుకొనెను.

ఆమెకుగాని, ఆతనికిగాని యా పేరులు నచ్చలేదు. ఎట్లు నచ్చును? ఈ ప్రపంచకమునందొక విచిత్ర స్వభావమున్నది. అది ఇంద్రియగోచరమగు దానిని మాత్రమే నమ్మును. మిగిలిన వానిని కొట్టి పారవేయును. నీవు గులాబి ఎర్రగా నున్నదందువు. 'ఎర్రగా నుండుట' అనగానేమి? సూర్యకాంతి కొన్ని రంగులను పరిరంభించి, మరికొన్నింటిని పరిహరించుననియూ, గులాబి విషయమునందట్లు పరిహరింపబడిన రంగు రక్తవర్ణమగుటచే నది ఎర్రగా కనుపట్టుననియూ గదా నేటి సిద్ధాంతము! అనగా దానికి – అట్టి గులాబికి – ప్రవృత్తి సహజమగు వర్ణత్వమేమియు లేదనియే గదాయర్థము!! ఆలోకంబగు పెంజీకటి కవ్వల లయించునదే అసలు రంగు... కాని ఈ ప్రపంచకము రోజును పడుచున్న మాయలోనే పడుచుండును. గూబసి పదారేళ్ల ప్రాయపుది. కొంకిరవ్వకు పందొమ్మిదేళ్లు. ఇట్టి ప్రాయమున వారికి ఇంద్రియాతీత పరిజ్ఞానము కలుగుట దుష్కరము. అట్లు కలిగినవారు లేరా? యన్నచో నున్నారు ఎచ్చటనో మాటి కొకరు, కోటికొకరు.

తమ పేళ్లు శ్రవణ సుభగముగా లేవని గూబసియు, కొంకిరవ్వయు కూడబలికికొన్నారు. వాటిని సంస్కృతీకరించి గూబసి కర్ణికయనియు, కొంకిరవ్వ రత్నాలకుడనియు పేర్లు మార్చుకొన్నారు. ఇట్లు సంస్కృతీకరించుకొనుట భాషా విషయమున గలదు. 'తామరసం' అనుపదమట్లు సంస్కృత భాషలోనికి పరకాయప్రవేశము చేసినదే!

కుళాయి నుండి వచ్చు వాయుఘోష అంతకంతకు నెక్కుడాయెను. ఇట్లు పదునైదు ముహూర్తములు గడచెను.

కుళాయి నుండి జల సమ్మిశ్రిత వాయుకణములు రాదొడగెను. ఆ వచ్చుటయందలి యందమే యందము! వాయుహతిచే శకలములై, శ్రీకరములై, జలములు చిమ్మబడుచుండెను. అది ఏనుగులు జలక్రీడలా



దుకొనివట్లుండెను. ముక్కంటి కంఠాభరణము గౌరీ సపత్నియగు గంగను బుసకొట్టి తరుము చున్నట్లుండెను. క్షీరోదధిమంథనవేళా వాసుకి ఫణోద్భూత వాయు ఫూత్కారమును తలపింప చేయుచుండెను.

గూబసి నివసించు ప్రాంతము మిట్టపైనున్నది. కవాటము బిగింపగనే వాహక స్నాయువులందలి ఉదకమంతయు వెనుకకు పోయి, యవి గాలితో నిండును. మరల నా గాలి పోవుటకు 'ఇంత' కావలయును. దీనికి నిపుణులేవేవో యుపాయ ములు సూచింతురుగాని యవి యప్రస్తుతము.

***

పడతులు వేగిరపడుచు తమ తమ బిందెలను నింపుకొనుచుండిరి.

గూబసి తోటి సామాన్య జనులతో సరిగ తన కడవ నుంచి నిరీక్షించుచుండెను.

తన తండ్రి తన తోటి యున్నతోద్యోగుల వలె ఏల ధనైక జీవనుడు కాకున్నాడు? సామాన్య బాలిక వలె తానీ శృంగాటక జలోద్యతనముకడ నిలుచుండుటయేమి? అను ప్రశ్నలామె మనోవీధి నప్రయత్నముగ బొడమెను. అది క్షణ మాత్రమే!

తనకట్టి యాలోచన పొడసూపినందుకు గూబసి మనసునందే త్రపాతప్తయైనది.

మనసు మరలించుకొనుటకై నీటికై కలగుం డువడు పడతులపై దృష్టి సారించెను.

అందరును తమ తమ భాండములను వరు సలో నుంచి తాము గుంపులు గుంపులుగా నూసులాడుకొనుచుండిరి.

క్రమక్రమముగా స్నేహసంభాషణలు దూరమ గుచుండెను. నెట్టుకొనుటలు, త్రోసికొనుటలు తీవ్రమాయెను. ఒక మాటకారి "ఔనమ్మా! రోజులు మారిపోయినవి. నా చిన్నప్పుడు -'వాన రాకడయు, ప్రాణం పోకడయు' తెలియరాదనె డివారు. నేడు 'గ్యాసు రాకడయు, కుళాయి పోకడయు' తెలియదనుచున్నారు" అని అంద రను నవ్వించెను.

క్రమముగా అందరును శాంతించి తమ వంతుల ప్రకారము పట్టుకొనుచుండిరి. ఇంకను నలుగురి పిదప గూబసి వంతు వచ్చును.

అంతఃపురమున బీరములు పల్కి ఆహవ మున వెన్నిచ్చిన వానివలె చూచుచుండగనే ధార సన్నమాయెను.

సరిగా గూబసి వంతు వచ్చుసరికి ధార నిల చెను.

కొంకిరవ్వ ఇది యంతయును జూచుచునే యుండెను. అతడికి గూబసి నిన్ని కష్టముల పాల్జేసిన మేనమామపై కోపము వచ్చెను. కన్న తండ్రియగు నాతని కన్నను గూబసిపై తనకే ఎక్కుడు ప్రేముడియని తలంచెను. ఇదియే మానవ హృదయమునందలి యాథార్థ్యము.

## 'డ్రీమ్‌గాళ్' రెడీ...

సునీల్ కోస్లా రూపొందిస్తున్న వివాదాస్పద వీడియో ఫిలిం 'డ్రీమ్‌గాళ్' విడుదలకు సిద్ధం అయింది. రేఖ గురించి అమితాబ్, మీనాక్షి శేషాద్రి గురించి ప్రధాని పి.వి., శిల్పాశెట్టి కలలోకొస్తే సి.ఇ.సి. శేషన్ మనోభావాలు బాల్ థాకరే కలలు ఇవన్నీ ఈ ఫిలింలో చోటు చేసుకున్నాయి. ప్రేక్షకులకు హాటు హాటుగా వుండే ఈ ఫిల్మ్‌కి



విభాదత్ పాటలు పాడింది. ఆమె అక్షయ్‌ఖన్నా సరసన నటించింది కూడా!

— సత్యశ్రీ

'తన మామ యింటియందే కుళాయిని బెట్టించిన నిన్ని తిప్పలుండకపోయెడివి గదా!' యనియు ననుకొనెను. కోపావేశమున నాతడు గూబసితో హూణమున నిట్లననెను.

"యువర్ ఫాదర్ యీజ్ యాన్ ఎక్సెంట్రిక్. హి హాజ్ పుట్ యు ఇన్ ఎ స్పాట్"

కొందరట్లే యుందురు. తమ భావమును స్వభాషలో కంటె పరభాషయందే స్పష్టతర ముగా వ్యక్తముజేయగలుగుదుమని యొక భ్రాంతి యుండును. ఆంగ్లము బాగుగా వచ్చుననుకొ నుట యొక యహంకృతి. స్వభాష రాదనుట యొక హేల.

అయినను కొందరి విషయమున నిట్టి పద్ధతి యనుసరణీయమే! ఎదుటివారిపై పగ తీర్చుకొ నుట కాంగ్లభాషయే 'వారి' కుచితమగు సాధ నము. ఆంగ్లమున వారొనర్చెడి భయంకర ప్రయో గముల వినుటయే 'వీరి'కుచితమగు శిక్ష!

పితృనిందావాక్యములు విన్న గూబసి మొగమె ర్రవారెను. ఆమెయు నాంగ్లమువనే

"వాచ్ యువర్ ల్యాంగ్వేజ్ ఎండ్ మైండ్ యువర్ ఓన్ బిజినెస్" అనెను.

## మీకు తెలుసా?

* కుతుబ్‌మినార్ తర్వాత మన దేశంలో ఎత్తైన కట్టడం రాజాబాయ్ టవర్.
* మనదేశంలో అత్యధికంగా షెడ్యూల్డ్ కులాల జనాభా ఉత్తరప్రదేశ్‌లో వుంది.
* భారతదేశంలో ఆత్మహత్యల రేటు ఎక్కువగా కేరళ రాష్ట్రంలో వుంది.
* త్రిపుర రాష్ట్రంలోని ఏకైక విమానాశ్రయం అగర్తలాలో వుంది.

— భోశ్రీ.

కొంకిరవ్వ తన తప్పును గ్రహించెను. కాని మొగము మాత్రము సుహృద్వ్యాపారిగ్రహ తిర స్కారోద్భూతి మానస క్షతతనే ప్రతిబింబించు చుండెను

కోపతాపములెట్లున్నను త్రాగుటకు మంచి తీర్థము వలయును.

కొంకిరవ్వ గిరుక్కున వెనుదిరిగి తన 'కవసాకి' యను ద్విచక్ర వాహనమును ప్రతాడనమున వ్రేల్చి, లంఘించి కూర్చుండి ఎందో వెడలిపో యెను.

గూబసి రిక్తహస్తములతో వెనుదిరిగెను. వారి పెరటిలోని బావి నీటితో ప్రవ్వదుకదు. అవి కటి కియుప్పలు.

తల్లీకూతుండ్ర విచికిత్స ముగియకుండగనే కొంకిరవ్వ 'కవసాకి' శబ్దము వినవచ్చెను.

కొంకిరవ్వ తన వాహనము నాపి దానిపై నుండి యొక సంపూర్ణ జలకలశమును దింపెను.

గూబసి మానసమానంద తరంగిత మయ్యెను. ఆ జలకలశము ఖగపతి దెచ్చిన యమృత భాండము వలె నామె హృదయమున మధుసే చనము చేసెను. ఆమెయందు తన తండ్రి నవజ్ఞ చేసిన వ్యక్తియెడల విరాగమున్నదా? అవిదిత విది తేంగితుడై తన్నలరించిన మేనబావ యెడల నను రాగముగలదా? ఇదియొక చమత్కారము. ఆమె యందదియును నున్నది. ఇదియును నున్నది. ఆమె మెడయందలి చంద్రహారపు రెండు పేటల వలె రెండును పరస్పరాశ్రితములయ్యు కలియకు న్నవి. అది అనురాగ విరాగములకు భిన్నమైన ఒక మధ్యమావస్థ.

కొంకిరవ్వను చూసి గూబసి నవ్వెను. గూబ సిని చూసి కొంకిరవ్వ నవ్వెను.

ఇరువురను చూచి చంద్రుడు నవ్వియే యుండును గాని మనకా విషయమవగతమగు నవకాశము లేదు! ఏలన అది రాత్రి కాదు! పగలు!

తమామ్‌షద్

(తెలుగువాళ్ళ 'గోల్డు నిబ్బు' విశ్వనాథను ప్రేమతో స్మరిస్తూ)